తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# గణములకు రారాజు

*"America Kokila"*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

## Happy Vinayaka Chavithi

పల్లవి.

గణములకు రారాజు,
గజరాజ వదనుడు,
ఫణి హారి పుత్రుడు,
పార్వతి నందనుడు.

అనుపల్లవి.

చవితిన పుట్టిన చక్కని
చంద్రుడు
రవి ప్రభా వదనుడు,
రాజీవ లోచనుడు.
||గణములకు||

నందనుని బడయగ,
నలుగు పిండితో సతి
అందమగు బొమ్మకు,
ప్రాణములు పోయగ,
చెంత వాకిట నిలచి
అమ్మ చెప్పిన రీతి
అందరని అడ్డిన సుందర
బాలుడు. ||గణములకు||

వాకిటన అడ్డగ ఉగ్రుడై
శివుడు
ఒక్క ప్రేటున శిరము
వేరుగ చేయగ,

గ్రక్కున నిజ మెరిగి
గజముఖుని చేయగ,
చక్కగ గణములకు
రాజైన వాడు.
||గణములకు||

విద్దె, విత్తములను
వరములిచ్చెడి వాడు
మోదక హస్తుడు,
మూషిక వాహనుడు,
నాద గాన ప్రియుడు,
నిర్మల వదనుడు,
సుదతి సతి పుత్రుడు,
సంస్కృత పురుషుడు.
||గణములకు||

పత్రి పూజ ప్రియుడు,
పార్వతి నందనుడు,
అతి భోజన ప్రియుడు,
ఆనంద రూపుడు
సిద్ధి, బుద్ధి పతి, సునిశిత
విజ్ఞాని
నాద బ్రహ్మల చేత
నుతుల నందెడి వాడు.
||గణములకు||



Post your comments on this article